


## ఘనంగా పుష్ప యోగోత్సవం

**నక్కపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్**

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి పుష్ప యాగో త్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అద్దాల మండపంలోఊయలలో పూలతో అలంకరించి ఉత్సవమూర్తులకు పవళింపు సేవ చేశారు. ఆదివారం ఆలయానికి ఊహించిన విధంగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం తీర్థం కిటకిటలాడింది.

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

సోమవారం 17-3-2025 పేజీలు 8

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


### ఉగాది వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా

## ప్రతి గ్రామంలో వైభవంగా జరుపుకోవాలి

**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



2 లో

### విద్యార్థులు ప్రశాంతంగా

## పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలి

పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలి -ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి -పదవ తరగతి పరీక్షల రాష్ట్ర పరిశీలకులు పి.శ్రీనివాసరావు



2 లో

## పెరుగుతున్న ట్రాఫిక్‌కు ధీటుగా రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు



2 లో

త్వరితగతిన సిద్ధం చేసేలా ప్రణాళిక -ఎమ్మెల్యే గంటాతో చర్చించిన వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్

### జీవీఎంసీలో ఘనంగా అమరజీవి

## పొట్టి శ్రీరాములు జయంతి



2 లో

## అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం

**ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు :జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్**



2 లో

## పర్యాటక ప్రదేశాలను సందర్శించాలి

**శారీరక శ్రమతో ఆరోగ్యం -ప్రతిరోజు ఒక గంట సమయం వ్యాయామానికి కేటాయించాలి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**




**అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్**

ఆరోగ్యానికి శారీరక శ్రమ ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఆదివారం యోగా లైఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీను పాడేరు జిల్లా కలెక్టర్ మిగతా 2లో

## తెలుగువారి ఆత్మ గౌరవం పొట్టి శ్రీరాములు : జిల్లా కలెక్టర్ అంబేద్కర్



2 లో

### జగన్ హయాంలో

## వ్యవస్థలన్నీ కూలిపోయాయి

**విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి**



2 లో

## పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాల్లో వసతుల కల్పన -పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం -గంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రం చేరుకోవాలి : రాష్ట్ర పరిశీలకులు టెహరా సుల్తానా, డి.ఇ.ఓ. మాణిక్యం నాయుడు వెల్లడి



2 లో

# జీవీఎంసీలో ఘనంగా అమరజీవి

విశాఖపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్

ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమర జీవియైన మహాపురుషుడు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ పొట్టి శ్రీరాములు అని జీవీఎంసీ వ్యయ పరిశీలకులు సి. వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని జీవీఎంసీ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో జీవీఎంసీ వ్యయ పరిశీలకులు వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర వేడుకగా ఈరోజు ఆంధ్ర రాష్ట్రం అంతా జరుపుకుంటున్నారని, 1901 మార్చి 16న జన్మించిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయులు, త్యాగ పురుషులని అన్నారు. ఆయన సామాజిక న్యాయం మరియు దళితుల అభ్యున్నతికి నిబద్ధతతో, వారి హక్కుల కోసం మరియు మతపరమైన ప్రదేశాలకు ప్రాప్యత కోసం వారి త్యాగనిరతిని గుర్తు చేశారు.మహాత్మా గాంధీ ప్రభావంతో ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమం వంటి ప్రధాన స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొని అనేకసార్లు జైలు శిక్ష అనుభవించి సస్య శ్యామలమైన ఆంధ్ర రాష్ట్రాన్ని వారి త్యాగంతో మనకు అందించిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వారి సేవలను, త్యాగాలను వ్యయ పరిశీలకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా..

నర్సీపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉగాది వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం ఉగాది పండుగమ ప్రతి గ్రామంలో హరోల్లాసాలతో జరుపుకునే వారని, అయితే ప్రస్తుతం పండుగలు క్రమంగా కనుమరుగవుతున్నట్లు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. వేటి తరం ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా సంప్రదాయ పద్ధతిలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్లోని 14,000 పంచాయతీల్లో ఉగాది పర్వదినాన్ని పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నర్సీపట్నం నియోజకవర్గంలోని 101 పంచాయతీలలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాల్సిందిగా సూచించారు. ప్రతి గ్రామంలో పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సంబురంగా ఉగాదిని జరుపుకోవాలని కోరారు. ఉగాది కొత్త సంవత్సరం ఆరంభానికి సంకేతమని, ప్రతి ఇంటా ఆనందం. వెల్లివిరిసేలా, గ్రామీణ ప్రాంతాల్లోనూ సంప్రదాయ ఉగాది వేడుకలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు ప్రశాంతంగా ..

అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్

విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను కల్పించాలని పదవ తరగతి పరీక్షల రాష్ట్ర పరిశీలకులు, విద్యాశాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు పి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం అనకాపల్లిలో ఆయన పర్యటించి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఉన్న బల్లలు చూశారు. విద్యార్థులు పరీక్షలు రాసుకోవడానికి అనుకూలంగా బల్లలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అన్ని ఫ్యాన్లు తిరిగే విధంగా సిద్ధం చేసుకోవాలన్నారు. సురక్షిత తాగునీటిని ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల పరిసరాలను ఆయన పరిశీలించారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి ఆరోపణలకి తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నందున నిర్వహణ పట్ల అధికారులు, సిబ్బంది అను నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుగా ఆయన పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ, స్క్వాడ్ బృందాల అధికారులతో మాట్లాడారు. ఎక్కడ ఏ లోపాలున్నా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 107 పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వీటిలో ఏడు సెంటర్లలో ఎస్ఎస్సీ బోర్డు విద్యార్థులతో పాటు ఓపెన్ స్కూల్ విద్యార్థులు కూడా పరీక్షలు రాస్తారన్నారు. 22 వేల 42 మంది రెగ్యులర్, 1258 ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు హాజరవుతారన్నారు. అలాగే 667 మంది ఓపెన్ స్కూల్ అభ్యర్థులు పరీక్షలు రాస్తారన్నారు. పరీక్షల కోసం ప్రతి కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, అవసరం మేరకు ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. అలాగే ఏడు ప్రత్యేక స్క్వాడ్ బృందాలను నియమించమన్నారు. ఈ స్పైడర్ బృందాల్లో విద్యాశాఖ అధికారులతో పాటు రెవిన్యూ, పోలీస్ అధికారులు ఉంటారు అన్నారు. జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తారన్నారు. పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఎటువంటి జిరాక్స్ కేంద్రాలు లేకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. పరీక్షలు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సహకారంతో ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే విధంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. పరీక్ష ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతున్నందున విద్యార్థులంతా ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రాలు చేరుకోవాలన్నారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెరుగుతున్న ట్రాఫిక్‌కు ధీటుగా రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు

విశాఖపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్

భీమిలి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదిత ప్రణాళిక గురించి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం. ప్రణయ గోపాల్ ఆదివారం చర్చించారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే సమయానికి అవసరమైన రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు వంటి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ కు గంటా సూచించారు. ప్రజలు హర్షించేలా ఎలివేటెడ్ కారిడార్లు, కనెక్టింగ్ రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు డిజైన్ చేయాలన్నారు. ఆనందపురం జంక్షన్ లో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా ప్రణాళిక రూపొందించాలని వి.ఎం.ఆర్.డి.ఎ. ఇంజనీరింగ్ అధికారులకు చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలున్నాయని, తాము ప్రతిపాదించిన రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు తదితరాల ప్రాంతాల పరిశీలనకు రావాల్సిందిగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ప్రణవ గోపాల్ కోరారు. రాబోయే రోజుల్లో పెరగబోయే ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ ఫీల్డ్ రోడ్లను కూడా ప్రతిపాదిస్తున్నామని ప్లానింగ్ అధికారులు తెలిపారు. రుషికొండలో నిర్మించనున్న వర్చువల్ రియాలిటీ ఎరీనా, త్రీ స్టార్ హోటల్, మధురవాడలో ప్రతిపాదించిన ఈస్ట్ కోస్ట్ హాబిటేట్ సెంటర్ ల గురించి చర్చించారు. వైసీపీ హయంలో అస్తవ్యస్తంగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ రోడ్ల ఎలైన్మెంట్ల మార్పు గురించి ప్రజాభిప్రాయాలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. వి.ఎం.ఆర్.డి.ఎ. జాయింట్ కమిషనర్ రమేష్, చీఫ్ అర్బన్ ప్లాంట్ వి.శిల్ప, చీఫ్ ఇంజనీర్ ఎం. వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

విజయనగరం బ్యూరో, మార్చి 16, మేజర్‌న్యూస్

జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు, రాష్ట్ర పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన విద్యాశాఖ అధికారి టెహరా సుల్తానా చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పరీక్షలు రాసేందుకు వీలుగా అన్ని గదుల్లో లైట్లు, ఫ్యాన్లు వంటి వసతులు కల్పించామన్నారు. వేసవి దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వంటి సౌకర్యాలు కల్పించామన్నారు. పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోందని, పదోతరగతి పరీక్ష హాల్‌టిక్కెట్ చూపించడం ద్వారా విద్యార్థులు పరీక్ష కేంద్రం వరకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు. పదో తరగతి పరీక్షల కోసం చేసిన ఏర్పాట్లపై వివరించే నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదివారం తమ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర పరిశీలకులుగా విచ్చేసిన టెహరా సుల్తానాతో కలసి యీ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని 119 పరీక్ష కేంద్రాల్లో 22930 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులు పరీక్షా సమయం కంటే గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలను నో ఫోన్ జోన్ గా ప్రకటించడం జరిగిందని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. జిల్లాలోని 35 సి కేటగిరీ కేంద్రాలకు కస్టోడియన్లను నియమించామన్నారు. జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా సి.సి.టివి కెమెరాలను అమర్చి పరీక్షలు నిర్వహిస్తున్నామని డి.ఇ.ఓ చెప్పారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసే నిమిత్తం 9 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో పరీక్షల సహాయ కమిషనర్ సన్యాసిరాజు, పార్వతీపురం – మన్యం డి.ఇ.ఓ. తిరుపతినాయుడు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మ గౌరవం పొట్టి శ్రీరాములు : జిల్లా కలెక్టర్ అంబేద్కర్

విజయనగరం బ్యూరో, మార్చి 16, మేజర్‌న్యూస్

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేశారని, పొట్టి శ్రీరాములు తెలుగు వారి ఆత్మ గౌరవమని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. అమరజీవి చిరస్మరణీయులని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పొట్టి శ్రీరాములు కృషి తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావడం, కర్నూలు రాజధానిగా పెట్టడం, ఆయన పేరున శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాని ఏర్పాటు చేయడం, విద్యాసంస్థలు, రోడ్లు, భవనాలు, వీధులను ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు రాష్ట్రం ఆయన చేసినటువంటి కృషిని గుర్తించిందన్నారు. పొట్టి శ్రీరాములు కృషి వల్లనే రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఇచ్చిన ఆలోచన, మార్గ దర్శకంలో, చూపించిన బాటలో నడిచిన మహాత్ముడు శ్రీ పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ అధికారి జాన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు కృషిని, త్యాగనిరతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జె.సి శ్రీనివాస మూర్తి, కలెక్టరేట్ ఏ.ఓ దేవ్ ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం

విశాఖపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ అన్నారు. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రాణాలను కూడా ఫణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అని, ఆయన జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రా ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన అమరుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవాని శంకర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాలను సందర్శించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏఎస్ దినేష్ కుమార్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. యోగా లైఫ్ వారి ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలపై ప్రచారం చేస్తూ తుంపాలలో గల యోగా లైఫ్ ఫౌండేషన్ భవనం నుండి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి మీదుగా బొజ్జన్న కొండ వరకు నిర్వహించిన ఆరోగ్యానికి, పర్యావరణానికి హితమైన సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ విలేకరులతో మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండుటకు శారీరక శ్రమ చాలా అవసరమని తెలిపారు. ప్రతిరోజు కనీసం ఒక గంట వ్యాయామానికి సమయం కేటాయించాలన్నారు. రోజువారీ కార్యకలాపాల లో సైక్లింగ్ ఒక భాగం చేసుకోవాలన్నారు. వ్యాయామం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలకు వ్యాయామం తప్పనిసరి చేయాలని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి బాగుంటే కరోనా వంటి వ్యాధులు వచ్చినప్పుడు శరీరం ఎదుర్కొంటుందని తెలిపారు. వ్యాధులు వచ్చినప్పుడు ఆసుపత్రికి డబ్బులు ఖర్చు పెట్టే కంటే, సైకిల్ కొనుక్కుని తొక్కడం ద్వారా ఆరోగ్యం ఆనందం వస్తుందని తెలిపారు. పాడేరు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మన వారసత్వ సంపద, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. బొజ్జన్న కొండను పర్యాటకంగా ప్రమోట్ చేయడంతో పాటు, ఆరోగ్యానికి వ్యాయామం ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ప్రచారం చేస్తూ యోగాలైఫ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు యోగ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా లైఫ్ ఫౌండర్ కె. బాబురావు, యోగ మాస్టర్లు దీపిక, రమాదేవి, మణికంఠ, మహాలక్ష్మి, స్థానిక డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో వ్యవస్థలన్నీ కూలిపోయాయి

విశాఖపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్

చంద్రబాబు నాయుడు సీఎంగా పగ్గాలు చేపట్టే నాటికి సుమారు రూ.11 లక్షలు కోట్లు అప్పులతో ఈ రాష్ట్రం ఉందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తున్నారు. జగన్ హయాంలో వ్యవస్థలన్నీ కుప్ప కూలిపోయాయి, హంద్రీ నీవా, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులు ఆగిపోయాయని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాలో 2 లక్షలు కొట్లు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారన్నారు. పోలవరం కోసం రూ.15 వేల కోట్లు అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. రూ.15000 కోట్ల రూపాయిల విద్యుత్ ఉత్పత్తి చేసిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు సూర్య ఘార్ ద్వారా సోలార్ విద్యుత్ అందిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో రహదారులు 35000 కిలోమీటర్లు రహదారుల పాడైపోయాయ న్నారు. అమరావతి కి సంబంధించి రెండు వేల కోట్ల రింగ్ రోడ్డు నిర్మాణం, అమరావతి కి అటు అనంతపురం లింక్ చేస్తూ రహదారి నిర్మాణం గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. హైదరాబాద్ లో 35000 ఐటి ఉద్యోగాలు కల్పన చంద్రబాబు నేతృత్వంలో జరిగిందని గుర్తు చేశారు. దావోస్ పర్యటన తో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చారన్నారు. విశాఖ లో ఐటి ఫార్మా ద్వారా ఉపాధి సృష్టిస్తున్నారు. సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నారన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అందిస్తున్నారన్నారు. మహిళలకు ఈ వి వాహనాలు ఇస్తున్నారు. విజయ సాయి రెడ్డి లాంటి వ్యక్తులు జగన్ కోసం మాట్లాడుతున్నారు అని ఎద్దేవా చేశారు. విజయ సాయిరెడ్డి నిజాలు మాట్లాడుతున్నారు. విజయసాయిరెడ్డిలో పరివర్తన వచ్చింది అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి!

## ఏడుగురు వ్యక్తులు అరెస్టు 9600 నగదు -6 సెల్‌ఫోన్లు స్వాధీనం!



మెరకముడిదాం, మార్చి 16, మేజర్‌న్యూస్

మండలంలో సిరియాల పేట గ్రామం లో పేకాట శిబిరం పై బుదరాయ వలస సబ్ ఇన్స్పెక్టర్ జె. లోకేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆదివారం దాడి చేశారు. పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి ఏడుగురు వ్యక్తులును, 9600 నగదును ఆరు సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

# పది పరీక్షల ఏర్పాటు పరిశీలించిన ఎంఈఓ

జలుమూరు మార్చి 16 మేజర్ న్యూస్

మండలంలోని 10వ తరగతి పరీక్షలను ఐదు సెంటర్లలో 676 మంది విద్యార్థులు రాస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. ఈ పరీక్షలు 17వ తేదీ నుండి 31 వరకు జరుగుతున్నట్లు తెలిపారు. పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు, మాస్ కాపింగు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎటువంటి అవరోధాలు లేకుండా పూర్తి వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆయనతోపాటు సెకండ్ ఎంఈఓ ఎం వి ఆర్ ఎస్ ప్రసాద్, జీజే కాలేజ్ సెంటర్ చీఫ్ సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు. జడ్పీహెచ్ఎస్ చల్లవానిపేట, జడ్పీహెచ్ఎస్ తిమడాం, శ్రీముఖలింగం, జలుమూరు జీజే కాలేజీ, విజ్ఞాన దుర్గ హై స్కూల్ చల్లవానిపేట. ఈ ఐదు పరీక్ష కేంద్రాలలో పది పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.



# పేకాట రాయుళ్ళతో పాటు 6 బైక్లు సీజ్

రామభద్రపురం, మార్చి 16, మేజర్‌న్యూస్

మండల పరిధిలో గిరి శిఖర ప్రాంతం కొండ కెంగువ పంచాయతీ ఎగు వున పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3వేల 380 రూపాయలు స్వాదీనం చేసుకొని 6 ద్విచక్ర వాహ నాలను సీజ్ చేసినట్లు బిబ్బికి రూరల్ సీఐ నారాయణరావు తెలిపారు. బాడంగి ఎస్ఐ తారాకేశ్వర రావు,కానిస్టేబుల్ నాగార్జునతో కలిసి మెరుపు దాడి చేసి పేకాట శిబిరాన్ని గుర్తించి దాడి చేశామన్నారు. అసాంఘిక కార్యక లాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని పట్టుబడితే కేసులు తప్పవని హెచ్చరించారు.

# మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్



భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ముఖ్య అతిథిగా హాజరై, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ భాషా ప్రాతిపదికపై ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలుగు భాషా వేదికగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం చేపట్టిన ఆయన ఆమరణ నిరాహార దీక్ష, భారత రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని కొనియాడారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించి, సత్యం, అహింస, హరిజనోద్ధరణ లక్ష్యంగా జీవించిన పొట్టి శ్రీరాములు త్యాగం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, చివరికి ప్రాణ త్యాగం చేసి భాషా సమగ్రతకు మార్గదర్శకుడయ్యారు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ టీ.వీ.విజయ్ కుమార్, ఎస్సై సురేంద్ర కుమార్ సహా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలు సమర్పించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

## పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ రామారావు



పలాస,మార్చి 16,మేజర్ న్యూస్

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేర రామారావు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం యావత్ భారతదేశం మరువలేనిదని కమిషనర్ రామారావు పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం పురపాలక సంఘ కార్యాలయ భవనంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జన్మించారని,ఆయన పేరుతో శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లాగా నేడు రూపాంతరం చెందిందని అన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు ఆయన ప్రాణత్యాగ ఫలితమే అని,కమిషనర్ రామారావు గుర్తు చేశారు.తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం చేపట్టి నిరాహార దీక్షతో ప్రాణాలను ఫణంగా పెట్టి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు.తెలుగు వారు జీవితాంతం రుణపడి ఉండాల్సిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయనను కొనియాడారు.ఆ మహనీయుని ఆదర్శాలను గౌరవిస్తూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు.అందరూ కలిసి మెలిసి ఐక్యమత్యంగా ఆయన సాధించిన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు పిలుపునిచ్చారు.

# భాషా ప్రాతిపదిక రాష్ట్ర ఏర్పాటు మార్గదర్శి పొట్టి శ్రీరాములు

## - శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

నరసన్నపేట మార్చి 16 మేజర్ న్యూస్




అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శ్రీకాకుళం పాత బస్టాండ్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రాతిపదిక రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను పణముగా పెట్టిన పొట్టి శ్రీరాములు ఆంధ్రుల పూజనీయులని, భాషా ప్రాతిపదిక రాష్ట్రాల ఏర్పాటు మార్గదర్శి శ్రీరాములని ఎమ్మెల్యే రమణ మూర్తి అన్నారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజల ఇబ్బందులను గుర్తించి భాష ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ఆమరణ నిరాహార దీక్ష చేసి, కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు దృఢ సంకల్ప పోరాటంతో ముందుకు సాగిన పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు చేసిన కృషి ఆంధ్రులు మరువలేనిదని, ఆయన దీక్షా ఫలితముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని అటువంటి మహనీయుని తెలుగు ప్రజలందరూ గుర్తుంచుకోవాలని, భాష భావజాలాన్ని విస్తరింపజేసి ఆంధ్రులను సంఘటితం చేసిన ఘనత మహనీయుడు పొట్టి శ్రీరాములు కే దక్కిందని, చిరస్మరణీయమైన ఆయన ఆదర్శప్రాయులని అన్నారు.

# హాల్ టికెట్లు ఆపితే చర్యలు తప్పవు

## - జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు



అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్

ఫీజు బకాయిలు ఇతర కారణాలతో విద్యార్థుల 10వ తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు నిలుపుదల చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ విద్యా సంస్థ అయినా, నిర్వాహకులైనా విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం లేకుండా వారి హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినా, అటువంటి ఫిర్యాదులు వచ్చినా అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తప్పవన్నారు. తగిన విచారణ చేయించి, ఆ పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేస్తామన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి ఫోన్ ద్వారా లేదా నేరుగా తీసుకురావాలని ఆయన కోరారు.

# కొలిక్కి వచ్చిన వృద్ధురాలి హత్య కేస్..

## నేరస్తుడిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు - కేసు చేదించిన పేట పోలీసులు

## -అభినందించిన సిఐ జె. శ్రీనివాసరావు

నరసన్నపేట మార్చి 16, మేజర్‌న్యూస్



నరసన్నపేట పట్టణంలో ఈనెల 3వ తేదీన బొంతల వీధి ప్రాంతానికి చెందిన కేవిటి గున్నమ్మ అనే వృద్ధురాలు దారుణ నరసన్నపేట పట్టణం సత్యనారాయణ నగర్ లో హత్యకు గురికావడం పాఠకులకు విధితమే. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించి కొలిక్కి తీసుకొచ్చారు. ఓ బాలుడిని అదుపులోకి తీసుకొని నేరము అతడే చేశాడని రుజువు చేశారు. నేరం రుజువు కావడంతో మైనర్ బాలుడిని శనివారం జువైనల్ కోర్టులో హాజరు పరచగా విశాఖపట్నంలోని అబ్జర్వేషన్ హోం కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఆ బాలుడ్ని తరలించినట్లు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నరసన్నపేట పోలీసులు కేసును కొలిక్కి తెచ్చేందుకు అహర్నిశలు శ్రమించారని, కేసు వేగవంత దర్యాప్తుకు ఎస్సై దుర్గాప్రసాద్, పోలీసులు చూపిన కృషి అభినందనీయమని సీఐ శ్రీనివాసరావు అన్నారు

# రెండెకరాల కాఫీ తోట దగ్ధం



డుంబ్రిగుడ, మార్చి 16, మేజర్‌న్యూస్

మండలంలోని తూటంగి పంచాయతీ లాసేరు గ్రామంలో కాఫీ తోటకు గుర్తు తెలియని దుండగులు నిప్పటించడంతో రెండెకరాలు దగ్ధమయ్యింది. బాధిత గిరిజనుడు భువనేశ్వరరావు మాట్లాడారు. సెంటు సాగు భూమి లేక కొండపోడును నమ్ముకుని జీవనం సాగిస్తున్నాని చెప్పారు. కొండపోడుతోనే రెండు ఎకరాల్లో కాఫీ తోటను సాగు చేస్తున్నానని అన్నారు. మధ్యాహ్నం కాఫీ తోటకు దుండగులు నిప్పటించడంతో పూర్తిగా దగ్ధమయ్యిందని వాపోయారు. 15 ఏళ్ల కష్టం బూడిదయ్యిందని లబోదిబోమంటున్నారు. ముగ్గురు పిల్లల చదువులు, వారి జీవోనపాధికి మిగిలిన తోట దగ్ధమవ్వడంతో రోడ్డున పడాల్సి ఉచ్చిందని ఆయన అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం కల్పించి ఆదుకోవాలని ఆయన కోరుతున్నారు.

# పగడ్బందీగా పది పరీక్షలు

డుంబ్రిగుడ, మార్చి 16, మేజర్ న్యూస్

డుంబ్రిగుడలో పగడ్బంధీగా పది పరీక్షల నిర్వహణకు చర్యల చేపట్టామని మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు తెలిపారు. మండలంలో నుంచి పది పరీక్షలకు 569మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. మూడు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు. ప్రభుత్వ గిరిజన బాలికలు, ప్రభుత్వ ఉన్నత, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలల కేంద్రాల్లో పరీక్షలు కట్టుదిట్టంగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

## కుటుంబ సభ్యులను కలిసిన అప్పారావు



పార్వతీపురం, మార్చి 16, మేజర్‌న్యూస్

కొండగొర్రి చుక్కా అలియాస్ కోనేరు అప్పారావు ఎట్టకేలకు కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. మార్చి 11న కొండగొర్రి చుక్కా కుటుంబ ఆచూకీ లభ్యమైంది. చుక్క కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌ను కలెక్టర్ కార్యాలయంలో మార్చి 11న కలిశారు. కొండగొర్రి చుక్క (అప్పారావు) కోరాపుట్ జిల్లా బంధుగాం బ్లాక్ పెద వల్లాడ పంచాయతీ చిన వల్లాడ గ్రామానికి చెందిన వ్యక్తి. చుక్కా తప్పిపోవడంతో భార్య విచారంతో మృతి చెందారు. ప్రస్తుతం చుక్క కుమార్తె దొంబుదొర సాయమ్మ, అల్లుడు దొంబుదొర చందు పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ మునక్కాయ వలస గ్రామంలో నివసిస్తున్నారు. తన తండ్రికి బాగా చూసుకుంటామని సాయమ్మ, ఆమె భర్త భరోసా ఇచ్చారు. అన్ని నిర్ధారణ చేసుకున్న అనంతరం తమిళనాడు శివగంగై జిల్లా కలెక్టర్ తో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ మాట్లాడి వెంటనే పార్వతీపురం నుండి ఉప తహసీల్దార్ కిరీటి, సహాయ కార్మిక అధికారి సి హెచ్ వెంకటేశ్వర రావు లను చుక్క కుమార్తె , అల్లుడు లతో సహా ప్రత్యేక వాహనంలో పంపించారు. అచ్చట అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకుని ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత ఆహ్వానం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చుక్క ఆరోగ్యం, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చుక్క 20 ఏళ్ల క్రితం రైల్ లో ప్రయాణం చేస్తూ "టీ" త్రాగుటకు రైల్ ఆగిన స్టేషన్ లో దిగారు. ఇంతలో రైలు కదిలిపోవడం, అతను అక్కడ ఉండి పోవడం జరిగింది. 20 సంవత్సరాలుగా కుటుంబానికి దూరంగా ఉన్నారు. ఇంతలో తమిళనాడుకి చెందిన అన్నాదురై గొర్రెల కాపరిగా కట్టు బానిసగా చేశాడు. అచ్చట గొర్రెల కాపరిగా పనిచేస్తున్నట్లు తమిళనాడు కార్మిక శాఖ అధికారులు ఈ ఏడాది జనవరి 31న నిర్వహించిన తనిఖీల్లో గుర్తించారు. ఈ విషయం పలు సమాచార మాధ్యమాల్లోనూ ప్రచురితం అయ్యింది. ఈ సందర్భంగా బొండేడ్ లేబర్ చట్టం క్రింద వసూలు చేసి తమిళనాడు ప్రభుత్వం అందించిన రూ.2 లక్షల చెక్కును, రూ.30 వేల నగదును చుక్క కు జిల్లా కలెక్టర్ అందజేశారు. చుక్క కు ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన చెప్పారు. ఆధార్ కార్డు తక్షణం వచ్చే విధంగా నమోదు చేస్తామని ఆయన అన్నారు. కుటుంబ జీవనానికి అవసరమగు గొర్రెల పెంపకం యూనిట్ మంజూరు చేస్తామని, గృహం అవసరమైతే మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇరవై సంవత్సరాల తరువాత కుటుంబంతో కలపడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కుటుంబ సభ్యులు వచ్చి వివరాలు అందించడం జరిగిందని అన్నారు. చుక్క కు కొత్త బట్టలు అందించారు. కుటుంబంతో కలవడం ఆనందంగా ఉందని చుక్క అన్నారు. సుదీర్ఘ కాలం అనంతరం కుటుంబంతో కలవడం శుభ సూచకం అని కుమార్తె, అల్లుడు అన్నారు.

## పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయం

పార్వతీపురం, మార్చి 16, మేజర్ న్యూస్



అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయుటకు ప్రధాన కారణం పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీజీకి ప్రియ శిష్యులని ఆయన పేర్కొన్నారు. "సబర్మతి ఆశ్రమంలో పొట్టి శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్ధత లు కలిగిన మహానుభావుడు శ్రీరాములు అని కొనియాడారు . తన కర్తవ్య దీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆశ్రమంలో అందరి మన్ననలనూ, గాంధీ ఆదరాన్నీ చూరగొన్నాడు." అని సబర్మతి ఆశ్రమం లో రాసి ఉండటం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. కులమతాల పట్టింపులు లేనివారని చెప్పారు. హరిజనుల ఆలయ ప్రవేశంకోసం నిరాహారదీక్ష బూని సాధించారని, మరోసారి నిరాహారదీక్ష చేసి, మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసారని తెలిపారు. శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చునని గాంధీజీ అనేవారని ఆయన చెప్పారు. శ్రీరాములు స్ఫూర్తి అంకితభావం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడవటం అత్యవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె .హేమ లత, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్.కృష్ణ, హాస్టల్ సంక్షేమ అధికారులు ఎస్.సాంబయ్య, దుర్గా ప్రసాద్, పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయండి

పార్వతీపురం మార్చి 16, మేజర్ న్యూస్ :





అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి 10 సంవత్సరాల 9 మాసాలు గడిచింది. గత తెలుగుదేశం ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కంపెనీ ఆస్తులను ఎటాచ్మెంట్ చేసినప్పటికినీ బాధితులకు డిపాజిట్లు చెల్లింపు చేయటంలో తాత్సారం చేసి విఫలమైందని అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇవి నాయుడు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఆర్ వి ఎస్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. వై.సి.పి. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటతప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసిందన్నారు. 10 లక్షల ఎక్స్గ్రేషియా పువ్వులలో పెట్టి ఆత్మహత్యలకు పాల్పడినవారి ఇళ్ళకు పంపుతామన్న మాటను మర్చిపోయి, నిలువునా మోసం చేసిందని వారు విమర్శించారు. నేడు అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తామని వాగ్దానం చేసిందన్నారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికినీ 9 మాసాల కాలయాపన జరగడంవలన నెల్లూరు, ప్రకాశం మరికొన్ని జిల్లాల్లో కోట్లాదిగా అగ్రిగోల్డ్ ఆస్తులు కొల్ల కొట్టడంతో బాధితుల్లో మరోసారి తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలనే ఆలోచనలో వున్నట్లు కనిపిస్తున్నా, నేటివరకూ నిర్దిష్టమైన చర్యలు ఒక్కటి కూడా చేపట్టలేదని వారు గుర్తు చేశారు. ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్ము ఖర్చుపెట్టాల్సిన పనిలేకుండా మన అసోసియేషన్ స్పష్టమైన సూచనలు చేసినప్పటికి తగు కార్యాచరణ ప్రారంభించకపోవటం అత్యంత విచారకరమన్నారు, అగ్రిగోల్డ్ కంపెనీ మాటలు నమ్మి 8 రాష్ట్రాలలో 32 లక్షలమంది 6,380 కోట్లు: అగ్రి పరివార్స్కముల పేరుతో మరికొన్ని వందల కోట్లు అగ్రిగోల్డ్ కంపెనీ సమీకరించి డిపాజిట్దారులను మోసం చేసిన విషయం అందరికీ తెలిసిందేన్నారు. డిపాజిట్దారులకు న్యాయం కొరకు చేస్తున్న పోరాటం నేడు తుదిదశకు చేరిందని వారు అన్నారు. ప్రజల కష్టార్జితం సొమ్ము వారికే దక్కాలని, అందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీన విజయవాడలో జరిగే "అగ్రిగోల్డ్ బాధితులు కన్నీటి పాదయాత్ర"లో ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు పాల్గొనాలని నాయుడు కుమారు క విజ్ఞప్తి చేసారు. అలాగే యుద్ధప్రాతిపదికన ప్రతిరోజూ పనిచేయునట్లు సమర్థవంతమైన అధికార బృందంతో ప్రత్యేక కమిటీని (ఎస్.పి.వి.) ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ అంశంపై ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసి, న్యాయపరమైన చిక్కులను సత్వరం తొలగించాలన్నారు. అదేవిధంగా అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి ఆరు నెలలు లోగా బాధితులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పార్వతిపురం మన్యం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

### రెండు సెంటర్ల ద్వారా 404 మంది విద్యార్థులు హాజరు -విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ

పార్వతీపురం మార్చి 16, మేజర్ న్యూస్ :



సోమవారం నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు మక్కువ మండలంలో రెండు సెంటర్ల ద్వారా 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మండలంలో గల మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకటభైర పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎ వెంకంపేట ఉన్నత పాఠశాల తో పాటు కేజీబీవీ , మోడల్ స్కూల్ నుండి మొత్తం 404 విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయినున్నారని ఆయన తెలిపారు. మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న 10వ తరగతి పరీక్షా కేంద్రం నుండి మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 162 మంది విద్యార్థులతో పాటు శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 46 మంది కలిపి 208 మంది విద్యార్థులు పరీక్షల రాయి ఉన్నట్టు తెలిపారు. అలాగే వెంకట బైరిపురం , ఏ వెంకంపేట, కేజీబీవీ పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్ విద్యార్థులకు చెందిన 196 మంది విద్యార్థులు మోడల్ స్కూల్స్ సెంటర్ కేంద్రంగా 10వ తరగతి పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు కావలసిన సౌకర్యాలు కల్పించడం జరిగిందని వెల్లడించారు. కేంద్రాలలో విద్యార్థుల పరీక్షలు రాసేందుకు బెంచీలతో పాటు లైట్ లు, ఫ్యాన్లు సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. అలాగే తాగునీటి సౌకర్యంతో పాటు అత్యవసర వైద్య సౌకర్యాలు అందించేందుకు పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ తెలిపారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమం

### గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూధనరావు -విద్యార్థులకు పలురకాల ఆటలు పోటీలు



గరుగుబిల్లి, మార్చి16, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాల యంలో జిల్లా గ్రంథాల యసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు ఆదివారం చదవ డం మాకిష్టం కార్యక్రమంను నిర్వ హించారు. ఈకార్యక్రమంలో భాగం గా పద్యంలు, గద్యంలు, మరియు చదరంగం, క్యారంబోర్డు, పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను సిద్ధం చేశా మని వీటిని చదువుకోవాలని కోరా రు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయ%శీ%లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమ%శీ%ను విజయ వంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహిం చిన చదవడం మాకిష్టం కార్యక్రమం లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వా హకులు మధుసూదనరావు తెలి పారు. ఈకార్యక్రమంలో పాఠకులు , విద్యార్థులు, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

### మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్

గుమ్మలక్ష్మీపురం, మార్చి 16, మేజర్‌న్యూస్

నేటి నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు గుమ్మలక్ష్మీపురం మండలం నుంచి 807 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో భద్రగిరి బాలుర పాఠశాల పరీక్షా కేంద్రంలో 170, ఏపీ గిరిజన గురుకుల బాలికల (పిటిజి) పాఠశాలలో 170, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162, టిక్కబాయి పాఠశాలలో 163, రేగిడిలో 109 మంది విద్యార్థులు పరీక్షలు రాయినున్నట్లు ఎంఇఒ బి.చంద్రశేఖర్ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రంల్లో విద్యార్థులకు తగిన ఫర్నిచర్, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్ తదితర మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ఎమర్జెన్సీ మెడికల్ సదుపాయం కల్పించడం జరిగిందని, ఎటువంటి అవాంతరాయ ఘటనలు జరగకుండా పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## 1400 లీటర్లు బెల్లపువూట ధ్వంసం



గుమ్మలక్ష్మీపురం, మార్చి 16, మేజర్‌న్యూస్

మండలంలోని పెదఖర్జ గ్రామ శివార్లలో నాటు సారా స్థావరాలపై ఎల్విన్ పేట పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1400 లీటర్లు బెల్లపు ఊటలను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ బిడ్డిక శివప్రసాద్ తెలిపారు. నాటు సారా తయారు అవుతుందని పక్కా సమాచారం రావడంతో దాడులు నిర్వహించినట్లు చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా నాటు సారా అమ్మకాలు, వంటకాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయాలి

### పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి



సీతంపేట, మార్చి 16, మేజర్‌న్యూస్

సీతంపేటలో ప్రతివారంసీతంపేటలో ప్రతివారం జరిగే వారపు సంతను పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ ఉత్పత్తులైన కొండచీపుర్ల అమ్మకాలు యొక్క రేట్లను గిరిజనుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ఉత్పత్తులను జీసీసీ కొనుగోలు చేయాలని జీసీసీ మేనేజర్లను పీవో ఆదేశించారు. గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించుటకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పీవో అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్లు కృష్ణ, నరసింహులు పాల్గొన్నారు. చేయాలని జీసీసీ మేనేజర్లను పీవో ఆదేశించారు.

## బాడంగి గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీ రాములకు ఘనంగా నివాళులు

బాడంగి, మార్చి 16, మేజర్‌న్యూస్

బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు అధ్యక్షతన ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా ఆయన కు ఘనంగా నివాళులు అర్పించారు ముందుగా వారు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారితోపాటు పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఆ మహనీయుడైన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు 58 రోజులు ఆమరణ నిరహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించి భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మూల పురుషుడు అయిన అమర జీవి పొట్టి శ్రీరాములు కు నివాళులు అర్పిస్తూ ఆ మహనీయుడు చేసిన సేవలు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటాలను స్మరించుకున్నారు.



## 10వ తరగతి పరీక్షలు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ జి.సూరిదేముడు



సీతానగరం మార్చి 16 మేజర్ న్యూస్

ఎలా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండలంలో మూడు సెంటర్లలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి చేసామని మండల విద్యాశాఖ అధికారి జి . సూరిదేముడు తెలిపారు ఈ మేరకు మూడు సెంటర్లను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను సమర్థవంతంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహిస్తున్నామని. మండలంలో గల మూడు ఎగ్జామినేషన్ సెంటర్లలో మొత్తంగా 503 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో 179 మంది . ప్రతిభ పాఠశాలలో 180 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూర్జ లో 144 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరవుతున్నారని పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ విధులను నిర్వహించే అంతమంది చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ మరియు ఇన్విజిలేటర్లకు గూగుల్ మీట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు, ఎగ్జామినేషన్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగిందని ఆమె తెలిపారు

## నియోజకవర్గంలో 2,246 మంది లబ్ధిదారుల గుర్తింపు

### పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, మార్చి 16, మేజర్‌న్యూస్




పార్వతీపురం నియోజవర్గంలోని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇందులో భాగంగా 2,246 మంది అర్హులను గుర్తించి,, వారు పక్కా గృహాలు పూర్తిచేసినట్టు చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని దీంతోపాటుగా నిరుపేద ప్రజలకు ఏ పార్టీకి చెందిన వారైనా వారికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామన్నారు. నియోజవర్గంలోని బలిజిపేట,సీతానగరం,పార్వతీపురం అర్బన్ పరిధిలోని పీ ఎం ఏ వై లబ్ధిదారులకు ప్రభుత్వ నుంచి అదనపు సాయం మంజూరైందన్నారు. నియోజవర్గంలో గతంలో గృహ నిర్మాణాలు చేపట్టి మధ్యస్థంలో నిలిపివేసిన బీసీ,ఎస్సీ లబ్ధిదారులకు సాయం కింద రూ.50,000, ఎస్ టి లబ్ధిదారులకు 75000, పీ వీ టీ జీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలి

గుమ్మలక్ష్మీపురం, మార్చి 16, (మేజర్ న్యూస్).

పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పళ్ళ సురేష్ కుమార్ కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు వైద్య సదుపాయాలు ఉండాలని, మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయం

### రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు -పొట్టి శ్రీరాములు చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళుల ర్పించిన మధు తదితరులు -పాల్గొన్న సంతోషపురం సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు)



గరుగుబిల్లి ,మార్చి16,మేజర్‌న్యూస్

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయమని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటం కు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం జరిగిన సమావే శంలో కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లా డుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయుటకు ప్రధాన కారణం పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు మహాత్మాగాంధీకి ప్రియ శిష్యులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు, అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అంబటి తవిటినాయుడు (రాంబాబు),తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతుల మీదుగా రిసోర్స్ సెంటర్‌కు శంకుస్థాపన

పార్వతీపురం, మార్చి 16, మేజర్ న్యూస్ :



ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేతుల మీదుగా ఆదివారం పార్వతీపురం పంచాయతీరాజ్ శాఖకు. మంజూరైన రిసోర్స్ సెంటర్ ను ఆయన శంకుస్థాపన చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన వెంటనే ఈ కేంద్రం మంజూరుకు కృషి చేశారన్నారు. మన్యం జిల్లా ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వం ఈ జిల్లాను గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేస్తున్నదన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలోని జంఝావతి మెడికల్ కళాశాలల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మరో 15 రోజుల్లో జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా పార్వతీపురం మన్యం అభివృద్ధిలో వెనకంజలో ఈ జిల్లా ఉందని, దీన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చినందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని అన్నివనరులు ఉండేటట్టు జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలు ప్రోత్సాహం అందిస్తున్నారని, భాగంగానే రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ రిసోర్స్ కేంద్రాన్ని 10 నెలల్లోగా పూర్తి చేయించేందుకు తనవంతు కృషి చేస్తామని ఎంఎల్ఎ అన్నారు. అధికారులు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## శాస్త్రోత్తంగా వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

### ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం



మక్కువ , మార్చి 16, మేజర్‌న్యూస్

మండలంలో చెముడు గ్రామంలో శ్రీ లక్ష్మీ సరస్వతి సహిత వరద గణపతి ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోత్తంగా ఆదివారం నిర్వహించారు. గడిచిన మూడు రోజులగా జరుగుతున్న నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారము నాడు ముందుగా దేవతామూర్తులను శుభ్రపరిచారు. అనంతరం ఉదయం ఎనిమిది గంటల 52 నిమిషాలకు దేవత మూర్తుల ప్రతిష్ట కార్యక్రమం, దర్ప దర్శనం, గోదర్శనం, కుంభ దర్శనం నిర్వహించిన శ్రీ వరద గణపతి స్వామి వారిని ప్రజల దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొని ఆ దేవదేవుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆదివారం జరిగిన వరద గణపతి ప్రతిష్ట కార్యక్రమమునకు మండల వైసీపీ నాయకులు మావుడి రంగు నాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పోస్టల్ శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పోస్టల్ శాఖ సూపరిండెంట్ శ్రీనివాసరావు



నెల్లిమర్ల, మార్చి 16, మేజర్‌న్యూస్

తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం పొందే పాలసీలను తపాలాశాఖ ప్రవేశపెట్టిందని, పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ శాఖ సూపరిండెంట్ కె శ్రీనువాసరావు సూచించారు. నెల్లిమర్ల పోస్టాఫీసుని అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో ఆదివారం ఆ సేవలను ప్రారంభించారు. పోస్టల్ శాఖలో నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, ఆర్డీ, ఎఫ్డీ, సీనియర్ సిటిజన్, సుకన్య తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోస్టాఫీసులో చిన్నమొత్తాలతో నెలనెల పొదుపు చేసుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పోస్టల్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోస్టు మాస్టర్ జి ఎర్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్ష రాయండి ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, మార్చి 16, మేజర్‌న్యూస్



పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలి ని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచించారు సోమవారం పదోతరగతి పరీక్షలు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె అన్నారు మీ బంగారు భవిష్యత్తుకు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు మొదటి అడుగు ఈ పది పరీక్షలని ఈ తరుణంలో లక్ష్యంపైనే గురిపెట్టాలని విద్యార్థులకు సూచించారు పరీక్షల రాసి మంచి ఫలితాలు సాదించాలని అలాగే ఫలితాలు ఎలా వచ్చినా మరోసారి ప్రయతించాలి తప్పితే ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని జీవితం చాలా గొప్పది ఒక మార్గం మూసుకు పోతే ఇంకొమరాగాన్ని భగవంతుడు తెరిచి వుంచుతాడని ఎప్పుడూ నిరాసకు గురి కావద్దని సూచించారు తల్లి దండ్రుల్ని వారి ప్రేమను వారి ఆశల్ని వారి కష్టాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి వారి లక్ష్యం వైపు ప్రయాణించాలన్నారు తల్లి దండ్రులకి సంతోషం కలిగించాలి తప్పితే భాదను కలిగించవద్దని హితవు పలికారు.

## నాటుసారా నిర్మూలనకు అందరూ సహకరించాలి



నెల్లిమర్ల, మార్చి 16, మేజర్ న్యూస్:

నాటుసారా నిర్మూలనకు అందరూ సహకరించాలని ఎక్సైజ్ సిఐ వెంకటరావు హెచ్చరించారు. నెల్లిమర్ల మండలం కొత్తపేట పంచాయతీ పరిధి అప్పయ్యపేటలో ఆదివారం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నాటుసారా తాగితే అధోగతి పాలవుతారని చెప్పారు. కుటుంబ అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలములో యథేచ్ఛగా కలప అక్రమ రవాణా పట్టించుకోని రెవిన్యూ, పరేష్ అధికారులు



లక్కవరపుకోట, మార్చి 16, మేజర్‌న్యూస్

మండలములో నిత్యం ఎదో ఒక చోట టేకు ఇతర విలువైన కలప రవాణా యాతేచ్ఛగా జరుగుతున్నా ఇటు స్థానిక రెవిన్యూ అధికారులు గాని అటు ఫారెస్ట్ అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి అక్రమ కలప రవాణా పై కఠిన ఆంక్షలు ఫైన్ లు వున్నా వాటిని అమలు చేయడం లో అధికారులు విఫలం అవుతున్నారనేది జగమెరిగిన సత్యం ముఖ్యంగా టేకు చెట్టు నరకాలి అంటే రెవిన్యూ అధికారులు కటింగ్ ఆర్డర్ ఇవ్వాలి ఆ కాపీ తోనే సా మిల్లులకు లేదా ఇతర అమ్మకాలకి ప్రభుత్వానికి కొంత సొమ్ము చెల్లించి తరలించాలి మండలములో సోంపురము మల్లి వీడు గోల్డ్ స్టార్ కొట్యాడ లలో ఈ కర్రలు కోసే మిల్లులు వున్నాయి ఇక్కడ ఎప్పుడు చుసిన అధిక మొత్తం లో కలప ఉంటుంది అయినా ఫారెస్ట్ డి ఆర్ ఓ బీట్ అధికారులు గార్డ్ లు తనికీలు నిర్వహించడం లేదు ఒక వేళ తనిఖీ చేసినా మిల్లు యజమానులతో లాలూచి పడి కేసులు నమోదు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడ వాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై వుంది ఇలా ఇష్టం వచ్చినట్లు చెట్లను నరికేస్తున్న అధికారులు పట్టించుకోక పోవడం వలన పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుంది లక్షల విలువ చేసే కలపను ప్రభుత్వానికి ఎటువంటి చలానాలు కట్టకుండా తరలించడం పై ఇప్పటికైనా అధికాలు ద్రుష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో కూడా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

### ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు బంకురు



రామభద్రపురం,మార్చి 16, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షుడు బంకురు జోగినాయుడు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మిర్తివలస గ్రామంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలు కూడా తీర్చడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పాత బకాయిలు చెల్లించడం లేదని, డీఏలు ఇవ్వలేదని, పీఆర్సీ కమిషన్ లేదని, ఇటువంటి ఎన్నో సమస్యలతో సతమత మవుతున్నారని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు ఇస్తోందే తప్పా ఆ దిశగా చర్యలు తీస కోవడం లేదని తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపుదల ముసుగులో విద్యను ప్రైవేటీకరణ చేయడమే ప్రభుత్వ ఉద్దేశంలా కనబడుతోందని ఆరోపించారు. పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి మీసాల వెంకట గౌరీశంకర్ మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును ఉపాధ్యాయ సంఘాలు స్వాగతిస్తున్నాయని, అయితే అందులో కొన్ని ఇబ్బందులను కూడా గుర్తిం చాలన్నారు. అలాగే కొన్ని పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, దీనివలన కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ఈ ఫౌండేషన్ స్కూళ్ల విషయంలో ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని. దీనివలన డ్రాపౌట్స్ పెరిగిపోయి ప్రైవేటు స్కూళ్లకు లబ్ధి చేకూర్చడం అవుతుందని తెలిపారు. దీనిపై తల్లిదండ్ర ఎలు, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈ ఫౌండేషన్ వ్యవస్థను తీసుకురావడం భావ్యం కాదని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో రెండు మీడియంలను కొనసాగించాలని, ప్రాథమిక స్థాయిలో తెలుగు తప్పనిసరిగా ఉండాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.జగదీశ్వరరావు మాట్లాడ తూ 117 జీవోను పూర్తిగా రద్దు చేయాలని, యుపీ పాఠశాలలను ఎత్తివేసే ఆలోచన విరమించుకోవాలని కోరారు. తల్లికి వందనంను ప్రభుత్వ పాఠశాలకే వర్తింపజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారికే సంక్షేమ పథకాలు అమలు చేయడంవలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం ప్రైవేటుపాఠశాలలకు వేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్లస్టర్ వ్యవస్థను మార్చాలని, గతంలోవలే స్కూల్ కాంప్లెక్సను పునరుద్దరించాలని కోరారు. సబ్జెక్ట్ కాంప్లెక్స్ వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఎన్నో సం వత్సరాల నుంచి పరిష్కారం కాని ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిసారించాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ఆక్రమణపై కదిలిన పంచాయతీ యంత్రాంగం

### పరిశీలించి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశం -ఆక్రమణలను ఉపేక్షించం ఈ.ఓ.

### -సూర్య కథనానికి స్పందనకు వందనం

నరసన్నపేట, మార్చి 16, మేజర్‌న్యూస్



నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారి ప్రాంతంలోని రోడ్డు ఆక్రమణలను గ్రామపంచాయతీ సిబ్బంది జెసిబి సహకారంతో ఆదివారం తొలగింపు చర్యలు చేపట్టారు. సూర్య దినపత్రికలో ఆక్రమణలపై ప్రచురితమైన కథనాలపై స్పందించిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. పేట పట్టణంలో జరుగుతున్న ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని మేజర్ పంచాయతీ ఈవో ను ఆదేశించారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ పి.ద్రాక్షాయణి ఆ ప్రాంతాలను పరిశీలించి తొలగింపు చర్యలకు ఆదేశించారు. రోడ్డు ఆక్రమణలు, అనుమతి లేని నిర్మాణాలపై కఠిన చర్యలు చేపడతామని అన్నారు. స్థానిక రాజకీయ ప్రతినిధులు, పట్టణవాసులు గ్రామపంచాయతీ చేపట్టిన చర్యలను అభినందించారు. స్థానిక పల్లిపేట జంక్షన్ నుండి సత్యవరం జంక్షన్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఆక్రమణలపై ప్రజా ప్రతినిధులు, ఆర్ అండ్ బి అధికారులు, మేజర్ పంచాయితీ అధికారులు దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## బాలక్రిష్ణ మాస్టర్ ఘన నివాళి



కంచిలి/సోంపేట, మార్చి 16, మేజర్‌న్యూస్

కంచిలి మండల రిటార్డ్ యంఈఓ జన్నెల బాలక్రిష్ణ మాస్టర్ సంతాప సభ ఆదివారం సోంపేట మండలం లో తన స్వగృహం నందు జరిగింది.కంచిలి మండల యంఈఓ పనిచేసిన తాను నిస్వార్ధ సేవకునగ,నిపక్షపాతిగ వ్యవహరించారని అడ్వకేట్ మడ్డు సర్వేశ్వరావు తెలియజేసారు.యాదవ కుల సంఘ నాయకునిగ పలు సేవలందించారని కొనియాడారు.కొరాడ షణ్ముఖరావు మాట్లాడుతూ బాలక్రష్ణ మాస్టర్ మాట్లాడుతూ కంచిలి యంఈఓ గా తన విదినిర్వహణ లో ఎటువంటి ఒత్తుల్లకు లొనవలేదని కటినంగ వ్యవహారించారని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏపిటియప్ అద్యక్షులు బుడ్డెపు కామేష్ రెడ్డి,కంచిలి జెడ్పిటిసి ప్రతినిది ఇప్పిలి క్రిష్ణారావు,రిటార్డు ఉపాద్యాయులు, రైతుకుల సంఘ నాయకులు జన్నెల ప్రసాదరావు,శంకరరావు,నర్తు అనీల్ మాష్టర్ మద్దిల బీమారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణపై సమావేశం



ఆమదాలవలస, మార్చి 16, మేజర్‌న్యూస్

ఆమదాలవలస కాలేజ్ గ్రౌండ్ లో ఏప్రిల్ నెల నుంచి జరగబోయే పీస్ బాల్ టోర్నమెంట్ గురించి సి యమ్ సి సి ఆర్గనైజర్ తమ్మినేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో ఆదివారం క్రికెట్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. సీనియర్, జూనియర్ క్రికెటర్స్ తో కలిసి పీస్ బాల్ టోర్నమెంట్ గురించి చర్చించారు. ఈ క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో అన్ని జట్లు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ క్రికెటర్లు ఈశ్వరరావు, గంధం వేణుగోపాలరావు, రాధాకృష్ణ, బిట్టు, అనీల్, కౌసిక్, శ్రీనివాస్, కాత్ర సుధాకర్ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి



ఆమదాలవలస, మార్చి 16, మేజర్ న్యూస్

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని మున్సిపల్ మేనేజర్ అన్నారు. ఆయన కృషితేనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకితమవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ తమ్మినేని గోవిందరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు పయనం



గాజువాక, మార్చి 16, మేజర్‌న్యూస్

జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు పయనమయ్యారు. ఆదివారం గాజువాక పాతకర్నవానిపాలెం బిజేపి కన్వీనర్, రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు డా.కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయం లో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఉత్తర్ ప్రదేశ్ లో సువార్తి యూని వర్శిటీలో జరగనున్న జాతీయ స్థాయి యూనివర్సిటీల కిక్ బాక్సింగ్ పోటీలకు జిల్లాలో ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీ నుంచి ఆరుగురు క్రీడాకారులు వెళ్తున్నారన్నారు. క్రీడాకారులకు అబినందనలు తెలుపుతూ విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నూకరాజు, కోచ్లు ఆనంద్, వర్మ ,వెంకట్,టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ క్లబ్ నుంచి జాతీయ పోటీలకు ఎంపికైన శ్రావణ్ కుమార్, సూరజ్ తరుణ్, గంట అజయ్, దినేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి పొట్టిశ్రీరాములు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, మార్చి 16, మేజర్ న్యూస్

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయు నికి ఘన నివాళి అర్పిస్తున్నాట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. తెలుగురాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం. ఆయన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకితమవుదామని తెలిపారు. హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

## పది పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాట్లు తప్పని సరి

### విద్యాశాఖ అధికారులను ఆదేశించిన గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, మార్చి 16, మేజర్‌న్యూస్:

నేటి నుంచి 31 వరకు జిల్లాలో జరగనున్న పదవ తరగతి పరీక్షల కు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు అసౌకర్యం కలగ కుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థులు అసౌకర్యాలకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడ ఇబ్బందులు పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కేంద్రం వద్ద వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రధమ చికిత్స అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## పలాసలో పర్యటించనున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి

### ఈ నెల 17, 18వ తేదీలలో రెండు రోజులు పాటు పర్యటన

శ్రీకాకుళం(పలాస/కాశీబుగ్గ/మందస) మార్చి 16, మేజర్‌న్యూస్



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు పలాస,కాశీబుగ్గ ,మందస మరియు సమీప మండల కేంద్రాలలో నేటి నుంచి రెండు రోజులు పాటు పర్యటన చేయనున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కార్యదర్శి ఎన్.పద్మజ తెలిపారు. ఆయా ప్రాంతాలలో గల అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, బాలసాధనం, కేజీబీవి లు సందర్శన మరియు బాల్య వివాహాలు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసము అధికారులు తీసుకుంటున్న చర్యలు గురుంచి సంబంధిత అధికారులుతో క్షేత్ర స్థాయి లో సందర్శించి సమీక్ష చేసి ఆరా తీస్తారు. 18 వ తేది సాయంత్రం తిరిగి రోడ్డు మార్గం ద్వారా మంగళగిరి బయలుదేరుతారు.

## కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



శ్రీకాకుళం, మార్చి 16, మేజర్‌న్యూస్

నేటి యువతకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయులని, అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని యువత అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులన్నారు. వారి జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శం కావాలి. అనుకున్న లక్ష్యాలను అధిగమించడానికి ప్రాణాలను కూడా పనంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఇ. అనురాధ, ట్రెజరీస్ డిప్యూటీ డైరెక్టర్ మోహనరావు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎల్. అప్పారావు, కార్యాలయ సిబ్బంది మమత, జి. గణేష్, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



శ్రీకాకుళం, మార్చి 16, మేజర్‌న్యూస్

తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతిని శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. శ్రీకాకుళం పాత బస్టాండ్ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్, ఆమదాలవలస, నరసన్నపేట శాసనసభ్యులు కూన రవికుమార్, బగ్గు రమణ మూర్తిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పొట్టి శ్రీరాములు ఆశయాలు భావితరాలకు ఆదర్శం. వారి విలువలను తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి" అని అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సత్యాగ్రహం, స్వాతంత్ర్య ఉద్యమంలో పొట్టి శ్రీరాములు చురుగ్గా పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ, "తెలుగువారి క్షేమం, అభివృద్ధి కోసం తమ జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు నంబర్ వన్‌గా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందని, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నంబర్ వన్‌గా నిలపాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యులయ్యారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

శ్రీకాకుళం, మార్చి 16, మేజర్‌న్యూస్



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణములో డిపో మేనేజర్ శ్రీకాకుళం-1 అమరసింహుడు అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి,ఉన్నత చదువుల చదువుకొని రైల్వేలో ఉద్యోగాన్ని సాధించి దానిని కూడా వదులుకొని నిరాడంబరముగా మద్రాసులో భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం సుమారుగా 58 రోజులు అమర నిరాహార దీక్ష చేసి అసువులు బాపి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడంలో పొట్టి శ్రీరాములు సేవలను పోరాట పటిమను శ్లాఘనీయమని గుర్తించి ఆయన పేరును నెల్లూరు జిల్లా నామకరణం చేయడమైనదని తెలియజేశారు. ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు గ్యారేజ్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పడమటమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్




కశింకోట, మార్చి 16, మేజర్‌న్యూస్

అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఈ రోజు కశింకోట గ్రామంలో శ్రీ పడమటమ్మ అమ్మవారి పొలాల్లో పండుగ సందర్భంగా అమ్మవారిని ఆయన దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మలాడ నూకాంబిక అమ్మవారి వార్షికోత్సవం

మునగపాక, మార్చి 16, మేజర్‌న్యూస్



మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి మొదటి వార్షికోత్సవం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ధూప దీప నైవేద్యముతో ప్రత్యేక పూజలు మరియు హొమం నిర్వహించారు, అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు, శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారి గుడి నిర్మాణానికి రూపకర్త గ్రామ ఉపసర్పంచ్ మంద రాము, గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో నిర్మించామని మందా రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి వరహా రామకృష్ణారావు (వాసు), మొల్లేటి మహేష్, లంబ శ్రీనివాసరావు, శరగడం జగ్గా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు

**తెర్లాం మార్చి 16 ( మేజర్ న్యూస్)**

అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు స్థానిక గ్రంథాలయములో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకి 58 రోజులు



ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్రులకు ఆరాధ్య దైవంగా మారారని ఆయన అభివర్ణించారు. అదేవిధంగా ఆంధ్రులకు భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎనలేని కృషిచేసిన మహనీయుడని ఆయన అన్నారు. ఆయన 1901 మార్చి 16న నెల్లూరు జిల్లా లో జన్మించారని తెలిపారు. గాంధీ మార్గాన్ని ఎంచుకొని సత్యం ధర్మం కోసం పోరాడిన అమరజీవని అన్నారు .ఇంకా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువై ధన్య జీవి అయ్యారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పిల్లలు పాఠకులు విద్యార్థులు ఉన్నారు.

# మహిళల స్వయం ఉపాధికై మహాప్రసాద్

**విశాఖపట్నం, మేజర్ న్యూస్ మార్చి 16:**

గృహిణులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో షీరో హెూమ్ ఫుడ్ పేరిట సంస్థని ప్రారంభించామని శీరో హెూమ్ ఫుడ్ సీఈవో తిలక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్ట్ లో షీరో మహాప్రసాద్ లోగోను జూనియర్ పిసి సర్కార్ కుమార్తెల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే 3000 వేల మంది మహిళలకు ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. శీరో హెూమ్ ఫుడ్స్ ఐదేళ్ల క్రితం చెన్నైలో ప్రారంభించామన్నారు. ఎటువంటి ఫుడ్ ప్రోడక్ట్స్ అయిన ఆదరణ ఉంటుందని, దానిని దృష్టిలో



పెట్టుకొని ప్రారంభించామని, ఇతర రాష్ట్రాల్లో కూడా ఆదరణ లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానంగా స్వీట్స్ స్నాక్స్ తో పాటు పచ్చళ్ళను సుమారు 2000 హెూమ్ ఫుడ్స్ పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నామని, మిలియన్ గృహిణిలు భాగస్వామ్యం కావాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రముఖులు పాకలపాటి విజయవర్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఇంట్లో ఉంటూ అందరికీ ఉపయోగపడేలా, శిరో హెూమ్ ఫుడ్ ప్రారంభించారని తెలిపారు. దేశ వ్యాప్తంగా 10 లక్షల మందికి చేరేలా కొత్తగా మహాప్రసాద్ లాంచ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఇదిలా ఉండగా శిరో మహాప్రసాద్ ఆవిష్కరణలో మెజీషియన్ జూనియర్ పిసి సర్కార్ కుమార్తెలు ముంతాజ్ సర్కార్, మొబాలి సర్కార్ సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో ఉంటూ కుటుంబానికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలబడేందుకు శిరో హెూమ్ ఫుడ్ సహకరించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళకు ఇది ఒక మంచి సువర్ణ అవకాశమని, హౌస్ వైఫ్ గా ఉంటూ శిరో హెూమ్ ఫుడ్స్ ద్వారా సంపాదించుకోవచ్చని వారు తెలిపారు. తమను దీనికి ఆహ్వానించిన సీఈఓ తిలక్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సిపిఓ జయశ్రీ, బాలీవుడ్ నటీమణులు స్నేహ షా, ప్రీతా మంజుధర్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు అమరజీవి ఆదర్శప్రాయులు

**అరకులోయ, మార్చి16, మేజర్ న్యూస్:**

నేటి యువతకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయులని కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై. విజయలక్ష్మి,ఎం.అనితకుమారి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను




ఆదివారం నిర్వహించారు.అమరజీవి జయంతి వేడుకల్లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ సూచనల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కళాశాల అధ్యాపకులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నాగబాబు,విజయలక్ష్మి,అనిత కుమారి మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహనీయుడన్నారు. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణ త్యాగం చేసిన మహానుభావుడని, అమరజీవి సేవలను పోరాట పటిమ శ్లాఘనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.లచ్చన్న, ఎస్.సోంబాబు, ఎస్. సురేష్, కె.దొన్ను, కె.భవాని, కె.అంబిక, వి. కామేశ్వరరావు, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

# ఘోరమైన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**సారవకోట, మార్చి 16, మేజర్ న్యూస్:**

నేషనల్ హైవే 326 ప్రధాన రహదారి అయిన పాతపట్నం టు శ్రీకాకుళం వెళ్లే రోడ్డు మీదుగా లారీ శ్రీకాకుళం నుండి వయా సారవకోట మీదుగా కారులో ఐదుగురు వ్యక్తులు వెళుతుండగా కూరుడింగి గ్రామం వద్ద ఈ రెండు వాహనాలు ఢీకొట్టడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పాతపట్నం కు చెందిన పెద్ద గోపి ప్రసాద్ భార్య రాణి దంపతులు అక్కడికక్కడే ఆదివారం మృతి చెంది నారు మిగతా ముగ్గురు వ్యక్తులు కు బలమైన గాయాలు తగలడంతో వైద్య వైద్యం కోసం 108 వాహనంలో తరలించిశ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు సంఘటన స్థలానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి అనిల్ కుమార్ సిబ్బందితో వెళ్లి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టిడిపి కష్టపడి పని చేసే వారి

# కష్టాన్ని పార్టీ గుర్తిస్తుంది

**- టీడీపీ కుటుంబ సాధికార సారధులు ఏర్పాటు సమావేశంలో పార్టీ క్యాడరకు దిశా నిర్దేశం చేసిన ఎంపీ కలిశెట్టి**





**రణస్థలం, మార్చి 17, మేజర్ న్యూస్:**

విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అధ్యక్షతన టిడిపి పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారథులను నియమించేందుకు ఎచ్చెర్ల నియోజకవర్గం, చిలకపాలెం కోట దుర్గ ఫంక్షన్ హాల్ లో నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎవరూ శాశ్వతం కాదని పార్టీ మాత్రమే చరిత్రలో శాశ్వతంగా ఉంటుందని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కర్ని తప్పకుండా వారి కష్టాన్ని గుర్తిస్తుందని తెలయజేసారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకత్వం ఎలా చెప్తే ఆ విధంగా ప్రతి కార్యకర్త నాయకులు జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు వరకు అదే తప్పకుండా అనుసరించాల్సి ఉంటుందని, పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులుకు మాత్రమే ఎటువంటి పదవులు అయినా, అవకాశాలైన ఇవ్వడానికి పార్టీ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, గ్రామస్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పాటుపడుతూ ప్రజల అవసరాలను తీరుస్తూ వారికి పథకాలను సక్రమంగా అందజేస్తూ జవాబుదారి తనంగా ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తని, పార్టీ వారి ఎదుగుదలకు సహకరిస్తుందని పార్టీ వాళ్లను మాత్రమే గుర్తుపెట్టుకుంటుందని తెలియజేశారు, పార్టీ నిర్ణయం అంతిమ నిర్ణయంగా మీరు భావించాలని, ప్రజల్లో ఉండకుండా ప్రజల కోసం పనిచేయకుండా తన చుట్టూ తిరిగినంత మాత్రాన తనుపార్టీ పరంగా ఏమీ చేయలేరని వాళ్ళకి సహకారం చేయలేనని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు, 60 మంది జనాభా కీ ఇద్దరు సాధికారసారధులను నియమించనున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. దీనికి సంబంధించి ప్రతి గ్రామ స్థాయిలోనూ కమిటీలను వేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, ఎక్స్ ఎంపీపీలు, ఎక్స్ జడ్పీటీసీలు , సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టించార్జిలు, బూత్ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో కూడా ఉపాధ్యాయుల

# సమస్యలు పరిష్కారం కావడం లేదు

**ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు బంకురు**

**రామభద్రపురం, మార్చి 16, మేజర్ న్యూస్**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షుడు బంకురు జోగినాయుడు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మిర్తివలస గ్రామంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. విద్యారంగ సమస్యలతోపాటు ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలు కూడా తీర్చడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పాత బకాయిలు చెల్లించడం లేదని, డీఏలు ఇవ్వలేదని, పీఆర్సీ కమిషన్ లేదని, ఇటువంటి ఎన్నో సమస్యలతో సతమత మవుతున్నారని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు ఇస్తోందే తప్ప ఆ దిశగా చర్యలు తీస కోవడం లేదని తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపుదల ముసుగులో విద్యను ప్రైవేటీకరణ చేయడమే ప్రభుత్వ ఉద్దేశంలా కనబడుతోందని ఆరోపించారు. పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి మీసాల వెంకట గౌరీశంకర్ మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును ఉపాధ్యాయ సంఘాలు స్వాగతిస్తున్నాయని, అయితే అందులో కొన్ని ఇబ్బందులను కూడా గుర్తిం చాలన్నారు. అలాగే కొన్ని పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, దీనివలన కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ఈ ఫౌండేషన్ స్కూళ్ల విషయంలో ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని. దీనివలన డ్రాపౌట్స్ పెరిగిపోయి ప్రైవేటు స్కూళ్లకు లబ్ధి చేకూర్చడం అవుతుందని తెలిపారు. దీనిపై తల్లిదండ్ర ఎలు, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈ ఫౌండేషన్ వ్యవస్థను తీసుకురావడం భావ్యం కాదని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో రెండు మీడియంలను



కొనసాగించాలని, ప్రాథమిక స్థాయిలో తెలుగు తప్పనిసరిగా ఉండాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. జగదీశ్వరరావు మాట్లాడ తూ 117 జీవోను పూర్తిగా రద్దు చేయాలని, యుపీ పాఠశాలలను ఎత్తివేసే ఆలోచన విరమించుకోవాలని కోరారు. తల్లికి వందనంను ప్రభుత్వ పాఠశాలకే వర్తింపజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారికే సంక్షేమ పథకాలు అమలు చేయడంవలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం ప్రైవేటుపాఠశాలలకు వేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్లస్టర్ వ్యవస్థను మార్చాలని, గతంలోవలే స్కూల్ కాంప్లెక్సను పునరుద్ధరించాలని కోరారు. సబ్జెక్ట్ కాంప్లెక్స్ వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఎన్నో సం వత్సరాల నుంచి పరిష్కారం కాని ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిసారించాలని వారు డిమాండ్ చేశారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**మెలియాపుట్టి. మార్చి 16. మేజర్ న్యూస్ :**

మెలియాపుట్టి మండలం, కొసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంధ్రా జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాతపట్నం రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజ పొట్టి శ్రీరాములు విగ్రహానికి జాతీయ నూలు పోగులు వేసి ఘనముగా నివాళులర్పించారు. ఇటీవల, జిల్లా స్థాయిలో, జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా సెకండరీ స్థాయిలో జరిగిన సింపోషియం (విశ్లేషనాత్మక చర్చ) పోటీలో 9వ తరగతి విద్యార్థులుసలాన వర్షిత,, రుద్రపంక్తి లాస్యలు ద్వితీయ స్థానము సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందిస్తూ ట్రస్టు తరుపున జ్ఞాపికలు, నగదు పురస్కారం అందజేశారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయులు ముక్కెర్ల రాజశేఖర్ ట్రస్టు తరపున జ్ఞాపిక బహుకరిస్తూ సన్మానం చేశారు.




అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర పై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులు డి. అనన్య, వై. తన్మయి, సిహెచ్ ప్రణీత్ కుమార్, ఎం .మహేశ్వరి లకు బహుమతులు అందజేశారు.చైర్మన్ రామరాజు మాట్లాడుతూ-పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు అని, భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలు కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని, నిత్య స్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. ఎం రాజశేఖర్, ఉపాధ్యా యులు ఆట్ల రవి, వై. విజయరామ్, రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# యురేకా సైన్స్ ఎక్స్పోలో విక్టరీకి జిల్లా ప్రథమ స్థానం

**పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 16:**

ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో జిల్లా స్థాయిలో నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్పో నందు పర్యావరణ సుస్థిరాభి వృద్ధి అంశంలో విక్టరీ పాఠశాల విద్యార్థులు వివేక్,జస్వంత్,హర్షవర్ధన్ సమిష్టిగా ప్రదర్శించిన మోడల్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందింది అని జ. వి .వే. అధ్యక్షులు



కుప్పిలి కామేశ్వర రావు ,సైన్స్ ఎక్స్పో నాయకులు పి.గోవిందరావు తెలియజేసారు.

ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను,గైడ్ టీచర్ హేమసుందర్ ను ప్రిన్సిపాల్ శంకరనారా యణ,డైరెక్టర్లు అప్పారావు, తారకేశ్వ రరావు,ఇతర ఉపాద్యా యులు,తల్లిదం డ్రులు అభినందనలు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాక్షించారు.



## పదో తరగతి పరీక్షలకు

# పకడ్బందీగా ఏర్పాట్లు

**అరకులోయ, మార్చి16, మేజర్ న్యూస్:**

ఈనెల 17వ తేదీ సోమవారం నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించాలని భావించిన అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లను పూర్తి చేసింది.పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.సమస్యాత్మక కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుది. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని, తాగునీరును అందుబాటులోకి ఉంచారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు విలేకరులతో మాట్లాడుతూమండలం నుంచి ఈ సంవత్సరం ఐదు కేంద్రాలలో 830 మంది బాల,బాలికలు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారన్నారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 140 మంది విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 160 మంది బాలబాలికలు,స్థానిక గిరిజన గురుకుల బాలుర పాఠశాల పరీక్ష కేంద్రంలో 140 మంది,రవ్వలగుడ గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 175 మంది, కెబి.గుడ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 215 మంది విద్యార్థినీ,విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయనున్నట్టు మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనలను పరిగణలోకి తీసుకొని ఇన్విజిలేటర్స్, విద్యార్థినీ,విద్యార్థులు మసులుకోవాలని ఆయన కోరారు.

## తోటపల్లి పిల్ల కాలువ

# దురాక్రమణ చర్యలేవి ..?

**కబ్జా చేసిన ఆ సామిని అదుపులోకి తీసుకోవాలని సిపిఎం డిమాండ్**

**తె ర్లాం మార్చి 16 ( మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని అప్పలమ్మపేట గొలుగువలస సతివాడ బూ రుపేట గ్రామాల రైతులకు తోటపల్లి కాలువ నుంచి 300 మీటర్ల వెడల్పు గల తోటపల్లి కాలవ నుంచి వెళుతున్న సాగునీటిని ఓ రైతు నాటు బండి వెళ్ళినంత స్థలాన్ని కబ్జా చేసిన రైతుపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివారం సతివాడ గ్రామానికి చెందిన లింగయ్య వారి చెరువు కు సాగునీరు వచ్చే రహదారిని నెమలాం గ్రామానికి



చెందిన ఓ రైతు కబ్జా చేసిన ఏ ప్రభుత్వము అధికార యంత్రాంగము చర్యలు తీసుకోలేదని వారు ఏ కరువు పెట్టారు. గత 19 ఏళ్లుగా కాంగ్రెస్ వైసీపీ అధికార పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేసి న వారి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని సతివాడ గ్రామానికి చెందిన రైతులు ధనంజయ నాయుడు మంది రైతులు మరి కొంతమంది రైతులు తీవ్రంగా ఆరోపించారు.. తోటపల్లి కాలువ నుంచి 300 మీటర్లు వెడల్పు కలిగిన లింకు ఛానల్ ద్వారా సరఫరా సాగునీరు అందితే దాదాపు 5 గ్రామాల ప్రజలకు సుమారు 1500 ఎకరా రాయికట్టుదారులకు ఉపయోగపడుతుందని ఈ సమస్య పరిష్కార దిశగా స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయన దృష్టి సారించి పరిష్కార మార్గం చేపట్టాలని వారంతా కోరుతున్నారు లేని పక్షంలో ఈ నెల 20న తాసిల్దార్ కార్యాలయం ముందు ఐదు గ్రామాల రైతులు ధర్నా చేపడతారని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జిల్లా రైతు సంక్షేమ అధ్యక్షులు ఎస్ గోపాలం జిల్లా నాయకులు శంకర్రావు తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలు పట్ల

# అప్రమత్తంగా ఉండాలి




**సంతబొమ్మాళి, మర్చి 16,మేజర్ న్యూస్ :**

సైబర్ నారాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తమై ఉండాలని సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం అన్నారు. మండలంలోని మరువాడలో ఆదివారం సంకల్ప కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. పెరుగుతున్న సాంకేతికతాను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలు పట్ల అవగాహన పెంచుకోవాలి అంతేకాక సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఎక్కువ శాతం మొబైల్ ఫోన్ ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. అలాగే మాదకద్రవ్యాలు వినియోగం వైపు వెళ్తే జీవితం నాశనం అవుతాయని అన్నారు. అలాగే మహిళల కోసం ప్రవేశపెట్టిన శక్తి యాప్ గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ మొబైల్లో డౌన్లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజ్, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం

# 15వ వార్షికోత్సవం

**సారవకోట, మార్చి 16, మేజర్ న్యూస్:**

ఆర్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం 15వ వార్షికోత్సవము వైభవంగా నిర్వహించారు పురోహితులు శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అనేకమంది వచ్చి సామూహికంగాఅనేకమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ నిర్వహించగా వేల సంఖ్యలో సహపంక్తి భోజనాలు చేశారు రాత్రి కళాకారులు చే శివ భాగవతం అనే వినోద కార్యక్రమము కళాకారులచే ప్రదర్శించారు కార్యక్రమాలు సర్పంచ్ తాడేల పూర్ణిమ రామదాసు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## చిల్లపేట చెరువు కోసం ఎమ్మెల్యే గంట శ్రీనివాస్‌రావు వినతి

తగరపువలస, మార్చి 16, మేజర్‌న్యూస్



భీమిలీ శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ రావుని కలిసి భీమిలీ లో ఒక ప్రధాన సమస్య అయినటువంటి చిల్లపేట చెరువు వల్ల వస్తున్న దుర్వాసన వళ్ల చిల్లపేట, జీరుపేట,చిట్టివలస ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని అలాగే చెరువు స్థలము 36 ఎకరాలు ఉండవలిసిన చెరువు 27 ఎకరాలు ఉంది అని దాని రీ సర్వే చేసి మళ్లీ దాని కట్టాలని జనసేన పార్టీ 2వ వార్డు ప్రెసిడెంట్ నీలపు శంకర్ రెడ్డి కోరారు. అలాగే దానికి గంటా సానుకూలంగా స్పందించి వెంటనే మాట్లాడతా అని హామీ ఇచ్చారు. మీ సేవ దగ్గర ఉన్న సత్యనారాయణపేట కొండమీద వాసులు వాటర్ కోసం గర్భిణీలు మరియు ముసలి వాళ్లు ఇబ్బంది పడుతున్నారు అని జనసేన పార్టీ 2వ వార్డు వైస్ ప్రెసిడెంట్ ఏం.ఎ. సత్యనారాయణ గంటా శ్రీనివాస్‌కి చెప్పారు. దానికి గంటా గారు సానుకూలంగా స్పందించారు. అలాగే సెక్రటరీ నాగేశ్వర్ రావు తగరపువలసలో వాటర్ లేక ఇబ్బందులు పడుతున్నారు అని కార్పొరేటర్ చిన్ని కుమార్ లక్ష్మి గారికి చెప్పారు. గంటా శ్రీనివాస్ రావు వెంటనే సమస్యలు అన్ని పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్



అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భముగా అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా? పి. రవి కుమార్ ఆద్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటాన్ని పూలమాలతో అలంకరించి వారు తెలుగు రాష్ట్ర ప్రజల కొరకు చేసిన సేవలను స్మరించుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టివలస సెక్షన్ పరిధిలో నూతన33/11 కేవీ ఉప కేంద్రంను ప్రారంభించిన గంటా

తగరపువలస, మార్చి 16, మేజర్ న్యూస్

భీమునిపట్నం మండలం చిట్టీవలస సెక్షన్ పరిధి లొ నూతనంగా 33/11కేవీ ఉపకేంద్రం టసబ్ – స్టేషన్ ఊ ను సుమారు 3.0కోట్ల రూపాయలతో గౌరవ నీయులైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చే శంకుస్థాపన చేయబడినది. దీనిలో భాగం గా విశాఖపట్నం సర్కిల్ సుపేరేంటిండింగ్ ఇంజనీర్ జి. శ్యామ్ బాబు, జోన్–3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు, భీమిలి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రొంగళి రమేష్, భీమిలి సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్స్ యూ. సకరయ్య, బొట్టా రవి, హరి ప్రసాద్‌లు మరియు భీమిలి ప్రముఖ నాయకులు హాజరైనారు.

## 18న నడుపూరు పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం



గాజువాక , మార్చి 16,మేజర్ న్యూస్

నడుపూరు పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం మార్చి17, 18 తేదీలలో జరగనున్నదని నడుపూరు పైడిమాంబ సమైక్యత సంక్షేమ సంఘం కమిటీ చైర్మన్లు మంత్రి శంకర్ నారాయణ , ములగపాక అచ్చింనాయుడు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో పండుగ ముఖ్య కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ తేదీ సోమవారం నాడు పైడిమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెల్లవార్లు భజనలు, తప్పెటగుళ్ళు, పులివేషాలు, బండ్ల వేషాలు సాముగరిడీలు , విద్యుత్ దీపాలంకరణల మధ్య ఎంతో కడు రమ్యంగా తోలేళ్ళు సంబరాలు జరుగుతాయని 18వ తేదీ మంగళవారం నాడు మేళతాళాలతో, విద్యుత్ దీపాలు , బాణాసంచా మందుగుండు సామగ్రితో ఊరేగింపుగా పైడిమాంబ అమ్మవారి అనుపు మహోత్సవము అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. భక్తులు యావన్మంది పైడిమాంబ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు. భక్తుల దర్శనార్థం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గోపి ,ములగపాక ప్రసాద్, పీత రమణ , బత్తిని నాగభూషణం, బొడ్డు కృష్ణారావు ,తాటికొండ సుదర్శన్, బత్తిన భాను కిరణ్ , ములగపాక బాబురావు , గొంప రామారావు, ఎం ఎన్ కె మూర్తి, ఎండ ఆదినారాయణ, ఇందల సోమనాయుడు , చెల్లూరి ఈశ్వరరావు, ఎలమంచిలి సంజీవరావు, సింహాద్రి అప్పారావు, ఇందల సంతోష్ , పీత కృష్ణ , కులుకూరి శ్రీను, చెల్లూరి సతీష్, ఇందల దేవుడు ,ఇందల అప్పలరాజు, బెల్లాల నాగేశ్వరరావు , కాదులూరి కనకారావు, పప్పుల నాగరాజు, బంగార్రాజు , ఆలయ అర్చకులు శ్యామ్ , కరపత్రం దాత జనపరెడ్డి రాజు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణం తొలగింపు

గాజువాక, మార్చి 15,మేజర్ న్యూస్



జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోనున్న భారత్ నగర్ లో అనధికార నిర్మాణాన్ని ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు స్పందించి తొలగించారు. శనివారం నాడు జీవీఎంసీ అధికారులు పోలీసుల సహాయంతో గత సంవత్సరం కాలంగా అధికారులు చుట్టూ తిరుగుతూ మా స్థలంలో ఇంటిని నిర్మించాలని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారుల కార్యాలయం చుట్టూ కాలు అరిగేలా న్యాయం చేయాలని తిరుగుతున్న మహిళకు ఎట్టకేలకు అధికారులు స్పందించి అనుమతి లేని అనధికార నిర్మాణాలను తొలగించారు. నిర్మాణాన్ని తొలగించేటప్పుడు ఆ ప్రదేశంలో ఎటువంటి ఉద్రిక్తతలు జరగకుండా పోలీసుల సమక్షంలో గాజువాక జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయం ప్లానింగ్ అధికారులు నిర్మాణాన్ని తొలగించారు . నాయకులు అండదండలతో మరొకరి స్థలంలో కొంత భాగాన్ని ఆక్రమించుకొని ఇంటి నిర్మించుకోవడంతో సదరు మహిళ ఉన్నతాధికారుల చుట్టూ న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాలను సమర్పించి, కోర్టుకు వెళ్లడంతో స్పందించిన జీవీఎంసీ అధికారులు మహిళకు సంబంధించిన స్థలములో జరిపిన నిర్మాణాన్ని తొలగించాలని గాజువాక జోనల్ కార్యాలయం పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో శనివారం సచివాలయం ప్లానింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తో కలిసి నిర్మాణాన్ని కూలగొట్టారు.

## స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### చిన్నారుల విద్యా యాత్రలో మరో మైలురాయి

విశాఖపట్నం, మార్చి 16, మేజర్ న్యూస్




స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్ లోని మెయిన్ బ్రాంచ్ లో విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో భవ్యంగా, కనువిందుగా జరిగాయి. ఈ కార్యక్రమం లో 70 మంది విద్యార్థులు రంగురంగుల గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లలో తమ తల్లిదండ్రులు, తాతామామల సమక్షంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్న చిన్న ముద్దు పిల్లల చిరునవ్వులు వారి ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించాయి. 2001లో స్థాపితమైన స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, "బుక్స్ లేవు – హోంవర్క్ లేదు – రాతలు లేవు" అనే వినూత్న విధానంతో కేజీ విద్యకు ఒక కొత్త దిశను చూపింది. ఈ ప్రత్యేకమైన విద్యా పద్ధతికి దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు లభించింది. ఇన్నోవేటివ్ మెథడాలజీకి దేశంలో ప్రథమ స్థానం పొందిన ఘనతను ఈ పాఠశాల సొంతం చేసుకుంది. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకొని, పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. ఈ పాఠశాలకు అప్పటి భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి తదితర ప్రభుత్వ ప్రముఖుల నుంచి గుర్తింపు లభించింది. ఈ గ్రాడ్యుయేషన్ డే చిన్నారులకు ఆనందకరమైన విద్యా వాతావరణాన్ని అందించాలనే పాఠశాల యొక్క నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది. ఇదే విధంగా స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ గాజువాక బ్రాంచ్ లో కూడా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మళ్ల రామునాయుడు మాట్లాడుతూ హోలిస్టిక్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్ గ్లోబల్ లీడర్స్‌గా పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, పాఠశాలలు కలసి తీసుకోవలసిన బాధ్యతలపై విశ్లేషణాత్మకంగా వివరణ ఇచ్చారు. స్కూల్ ప్రిన్సిపాల్ మళ్ల వాణిశ్రీ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పాఠశాల అభివృద్ధిలో అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మళ్ల సర్వాణి, టీచింగ్ టీమ్, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోపిడీ లేని సమాజం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేసింది

### అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి: బాలేపల్లి వెంకటరమణ




కే.కోటపాడు, మార్చి 16, మేజర్‌న్యూస్

దోపిడీ లేని సమాజం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ చేసిందని, ఇప్పటికీ చేస్తూనే ఉందని, అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆదివారం ఉదయం కే కోటపాడు మండలం కింతాడ పంచాయతీ రామచంద్రపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మండల మహాసభ ఘనంగా జరిపారు. సిపిఐ కే.కోటపాడు మండల సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి బాలేపల్లి పాల్గొని ప్రసంగించారు. మూడు ఏళ్లకు ఒకసారి జరిగే ఈ సభలకు కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.1925 డిసెంబరు 26న కాన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అయిందని, ఇప్పటికీ 100 సంవత్సరాల్లో అడుగు పెడుతున్నామని చెప్పారు. ఈ 100 ఏళ్లలో ఎంతోమంది జైలు జీవితం గడపాలని, అలాగే ఎంతోమంది వీరమరణం పొందాలని అన్నారు. దోపిడీ లేని సమాజం కోసం ఇప్పటికీ పనిచేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటిదాకా నిరుపేదలకు 40 వేల ఎకరాలు పోరాటాలు చేసి పంచామని చెప్పారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు కాలేదని వాటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీ వివిధ శాఖల నాయకులు మాట్లాడారు. అనంతరం కే కోటపాడు మండల సమితి ఎన్నిక ఏకగ్రీవం అయింది. కమిటీలో ఏడుగురు సభ్యులను నిర్ణయించుగా సిపిఐ కమిటీ కార్యదర్శిగా గొర్లి దేవుళ్ళు, సహాయ కార్యదర్శిగా రెడ్డి అప్పలనాయుడు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేచ లకు కాసు బాబు, నాయకులు పొంతపల్లి రామారావు, అనకాపల్లి చోడవరం చీడికాడ దేవరాపల్లి మండలాల సిపిఐ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




జలుమూరు మార్చి 16 మేజర్‌న్యూస్

శ్రీముఖలింగం గ్రామంలో ఉన్న గిరిదారి ఫిల్లింగ్ స్టేషన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే మరియు గిరిధారి ఫిల్లింగ్ స్టేషన్ వారు బొంగు దొరబాబు శ్రీముఖలింగం గ్రామం వారి ఆధ్యర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం కార్యక్రమం చెయ్యడం జరిగింది, ఈ శిబిరం లో 62 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 20 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు మరియు కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 2,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1, కంటి రెప్పల చికిత్స కోసం 2,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు రెఫెర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిధారి ఫిల్లింగ్ స్టేషన్ వారు బొంగు దొరబాబు, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ "రత్నం రాజు", శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ సి హెచ్ అశ్వని కుమార్, నర్సింగ్ స్టాఫ్ ". అనితా" వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద లారీల నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో - నిండు ప్రాణం బలి

### ప్రయాణికులు మొరపెట్టుకున్న - చలనం లేని అధికారులు

మునగపాక, మార్చి 16, మేజర్‌న్యూస్



మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్ జంక్షన్‌లో ఉదయం భారీ వాహనం పెద్ద లారీ అచ్యుతాపురం నుంచి అనకాపల్లి ప్రయాణం చేస్తున్న లారీ మునగపాక జంక్షన్ వచ్చేసరికి, మునగపాక గ్రామానికి చెందిన మాడ కన్నారావు(52) తన ఇంటి నుంచి మెయిన్ రోడ్‌కి ప్రయాణం చేస్తున్న దిశలో ఎడమవైపు రోడ్డు ప్రక్కనుంచి వెళ్తుండగా వెనకాతల నుంచి లారీ ఢీకొనడంతో అక్కడకక్కడే మృతి చెందాడు, ఈ పెద్ద లారీలకు ఒక క్లీనర్ లేకుండా, పెద్ద పెద్ద సౌండ్ హారన్ కొట్టుకుంటూ, అతివేగం, పరిమితికి మించి భారీ లోడుతో, ఎంతోమంది మరణించిన అధికారులు స్పందించకపోవడం విచారకరమని ఈరోజు జరిగిన యాక్సిడెంట్ నిదర్శనమని మునగపాక అఖిలపక్ష పార్టీ నాయకులు విమర్శించారు, తూతూ మంత్రంగా బైపాస్ జంక్షన్లో చిన్న హెచ్చరిక బోర్డు పెట్టి భారీ వాహనాలకు ప్రవేశం లేదు బోర్డు పెట్టి అధికారులు మమ అనిపించారు, గతంలో మునగపాక అఖిలపక్ష పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భారీ వాహనాలు రాకుండా గడ్డర్ లు ఏర్పాటు చేస్తే పోలీసు శాఖ, ఆర్ అండ్ బి, ఆర్టీవో అధికారులు అభ్యంతరం తెలియజేశారు, గతంలో నాగులపల్లి జంక్షన్ లో మునగపాక గ్రామస్తుడు టెక్కలి సురేష్ వెనకాతల నుంచి ఢీకొనడంతో చెందిన విషయం తెలిసిందే, ఇంతమంది ప్రజలు చనిపోయిన, యాక్సిడెంట్లో చేతులు కాళ్లు విరిగిపోయి, అంగవైకల్యంతో ఉన్న, అధికారులు పెద్ద లారీలపై ఎందుకంత ప్రేమ తెలియడం లేదని ప్రజల విమర్శిస్తున్నారు, ఈ పెద్ద లారీలను అనకాపల్లి బైపాస్ నుంచి వయా ఎలమంచిలి అచ్యుతాపురం మీదగా పంపించడం, అనకాపల్లి నుంచి లంకెలపాలెం పరవాడ వయ అచ్చుతాపురం పంపించాలే తప్ప, అనకాపల్లి బైపాస్ నుంచి అచ్చుతాపురం పంపించి ఎంతమంది ప్రాణాలు తీస్తారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు, నంబర్ ప్లేట్లు లేని లారీలు, పరిమితికి మించి అధికలోడు, నిర్లక్ష్యపు డ్రైవింగ్, లారీ కు క్లీనర్ లేకుండా ప్రయాణం, లారీ ఓనర్స్ కు అధికారులు ఎందుకు సపోర్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు, సాక్షాత్తు మునగపాక పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దృష్టికి సూర్యప్రతినిధి తీసుకువచ్చిన ప్రయోజనం లేకపోవడం , ఒక నిండు ప్రాణం బలి అవ్వడం బాధాకర విషయం అని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు, లారీ యజమానులు యాక్సిడెంట్ చేయడం కేసు కట్టుకొని ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోండి అని నిర్లక్ష్యం సమాధానం చెప్పడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు, ఈరోజు నుంచి పెద్ద లారీలు ఈ రోడ్డు గుండా ప్రయాణించడం నిషేధించాలి, అని కరాకండిగా మెయిన్ రోడ్డుపై బైఠాయించారు, డీఎస్పీ విష్ణు స్వరూప్, కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై పి ప్రసాదరావు తో అకలపక్ష పార్టీ నాయకులు చర్చలు జరిపి స్పష్టమైన హామీ, ఈరోజు నుంచి భారీ వాహనాలను అనుమతించమని, డీఎస్పీ ఆమె ఇవ్వడంతో రాస్తారోకో నుంచి విరమించి, మృతుడు పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు, అలాగే రేపు ఉదయం సోమవారం జిల్లా ఎస్పీ కు వినతిపత్రం ఇవ్వాలని, పోలీస్ శాఖ అధికారులు సూచించారు, ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీ నాయకులు మొల్లేటి సత్యనారాయణ, ఆడారి అచ్చం నాయుడు, మల్ల జయమ్మ, టెక్కలి పరశురాం, పెంటకోట గిరిబాబు, ఆడారి జానకి, దాడి ముసలి నాయుడు, కాండ్రేగుల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవరంలో పారిశుధ్య పనులు

### పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి - ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు

నరసన్నపేట, మార్చి 16, మేజర్‌న్యూస్



నరసన్నపేట మేజర్ పంచాయతీ సత్యవరం వార్డ్ పరిధిలో మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలు,పూడికతీత పనులు మినీ జెసిబి సహకారంతో ఆదివారం తొలగింపు ప్రక్రియను చేపట్టారు. గ్రామంలో పారిశుధ్య పనులకు మేజర్ పంచాయితీ ప్రాధాన్యతిస్తుందని, ప్రజలు తమ వంతు సహకరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డుమెంబెర్స్ నీలం రాజు , సీర లక్ష్మీనారాయణ, మావుదూరి జగదీష్ బాబు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సీ పబ్లిక్ పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు

### నేటి నుంచి ప్రారంభం -పరీక్షా కేంద్రాల వద్ద అమల్లో 144 సెక్షన్ -జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్



ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ –2025 కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో ఆదివారం తెలియజేసారు. మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహించబడునన్నారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 107 పరీక్షా కేంద్రాల్లో 22,042 మంది విద్యార్థులు (బాలురు – 10,435, బాలికలు – 10,339) పరీక్షలు రాయనున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాలకు సంబంధించి పలు ముఖ్య సూచనలు చేశారు. విద్యార్థులు ఉదయం 9:00 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం నుండి బయటికి వెళ్లడానికి అనుమతి లేదన్నారు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందన్నారు. పరీక్ష హాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరూ మొబైల్ ఫోన్ తీసుకురావద్దని హెచ్చరించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని, సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్ డివైజులు, స్మార్ట్ వాచ్‌లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసివేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడడం నిషేధమని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. విద్యార్థులు ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ లేదా అనైతిక చర్యలకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్‌ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయం పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేయబడిందని, బ్యాగులు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల భద్రతకు పూర్తి బాధ్యత అభ్యర్థులదేనని తెలియజేసారు.

## నేటి నుండి 31వరకు 10వ తరగతి పరీక్షలు

భీమునిపట్నం,మార్చి 16, మేజర్ న్యూస్

నేటి నుండి 17-3-2025నుండి 31-3-2025వరకు భీమిలి లో 4సెంటర్స్, 1)ఏపీ రెసిడెంటిల్ స్కూల్ 2.మున్సిపల్ హైస్కూల్ 3. సెంటాన్స్ స్కూల్ 4. పి. ఎన్. ఏం. హైస్కూల్ లలో రెగ్యులర్ ఎస్. ఎస్. సి. పరీక్షలతో పాటు ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా జరుగుతాయి. మొత్తం 4సెంటర్‌లలో 200మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు హాజరు కానున్నారని ఏం.శివరాణి, భీమిలి ఏం.ఇ.ఓ. తెలిపారు.

## గొలుగొండ మండలంలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఎంఈఓ సత్యనారాయణ అండ్ అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు

గొలుగొండ, మార్చి 15, మేజర్‌న్యూస





గొలుగొండ మండలంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి ఓ.సత్యనారాయణ అండ్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు. సోమవారం నుండి జరిగే పరీక్షలకు మండలలో 3 పరీక్ష కేంద్రాలు ఉండగా, చిడిగుమ్మల హైస్కూల్లో 161 మంది, గొలుగొండ డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 259 మంది, ఎఎల్.పురం హైస్కూల్లో 181 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. మండలం మొత్తం 574 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నరన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇప్పటికే విద్యార్థులకు మంచినీళ్ల సౌకర్యం, వైద్య బృందాలను ఏర్పాట్లు చేశామన్నారు.

## గణబాబు నగర్‌లో అన్నదానం

ఆరిలోవ, మార్చి 16, మేజర్‌న్యూస్



జీవీఎంసీ 12 వ వార్డు, గణబాబు నగరలో శ్రీ వినాయకుని ఆలయ వార్షికోత్సవసందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు సుమారు 2వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు ఎమ్మెల్యే కుమారుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొని భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, కాయత గోవిందరావు, కొయ్య పైదిరాజు, మక్కా దామోదర్ లోవరాజు,శ్రీను రమణ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వైబి అగ్రహారం, ఎంబి.పట్నంలో అభివృద్ధి పనులు ప్రారంభం

నర్సీపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్



నాతవరం మండలం వైబి.అగ్రహారం గ్రామంలో రూ.18లక్షలు, ఎంబి.పట్నంలో రూ.8లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణ పనులను ఆదివారం కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఈ ఎనిమిది నెలల్లో రూ.78 కోట్లు అభివృద్ధి పనుల కోసం వెచ్చించారని చెప్పారు. ఆ నిధులతో ఇప్పటి అన్ని గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటివి నిర్మించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, టీడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, టీడీపీ యువ నాయకులు పారిశ్రామికవేత్త వెలగా కృష్ణారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, ఒనుం శ్రీనివాసు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏనుగులజోన్ జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం తగదు : సిపిఎం పార్టీ నాయకులు

సీతానగరం, మార్చ్ 16 మేజర్‌న్యూస్



ఏనుగులజోన్ జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం తగదని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రెడ్డి వేణు అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యవర్గం సమావేశం జరిగింది. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ జోగంపేట వద్ద జిల్లా అటవీ శాఖ అధికారులుఏర్పాటు చేస్తున్న ఏనుగులజోన్ జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం తగదని, ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న గిరిజనులు దళితులు పట్టాలున్న భూములకు రక్షణ కల్పించాలని, కొండ చుట్టూ కందకాలు తవ్వడం వలన వర్షాకాలంలో గెడ్డలు ద్వారా కొండ చుట్టూ గల రైతుల ఆయకట్టు భూములకు క్రింది గల చెరువుల్లో నీరు చేరే అవకాశం లేకుండా పోతుందని, ఈ కొండ చుట్టూ గల రైతులు వ్యవసాయ భూములు వర్షాధారంపై ఆధారపడి ఉన్నాయని,కావున తక్షణమే ఏనుగుల జోన్ ఏర్పాటు చేసే ఆలోచనలను జిల్లా అధికారులు విరమించుకోవాలని, మండలంలో గల అని రాజకీయ పార్టీల నాయకులు రాజకీయాల కతీతంగా పోరాటంలోకి ముందుకు రావాలని, మండల ప్రజలకు మద్దతు తెలియజేసే విషయంలో నాయకులు ముందుకు కలిసి రావాలని తెలిపారు, అన్ని వర్గాల ప్రజలకు నష్టం కలిగించే ఏనుగుల జోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రేపు జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాలు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు రెడ్డి లక్ష్మం నాయుడు, రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ,బోరపరెడ్డి అప్పారావు, రెడ్డి రమణమూర్తి, పాల్గొన్నారు.